# ఉమ్మడిగానా... విడివిడిగానా...

## 2011 గ్రూప్1 మెయిన్స్‌పై తర్జనభర్జన

సాక్షి, హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2011 గ్రూప్1 పోస్టులకు మళ్లీ మెయిన్స్, ఇంటర్వ్యూలను ఉమ్మడిగా నిర్వహించాలా లేక వేర్వేరుగానా అనేదానిపై ఏపీపీఎస్సీలో తర్జనభర్జన కొనసాగుతోంది. దీనిపై ఏపీపీఎస్సీ గురువారం సమావేశమై చర్చించింది. ఉమ్మడి రాష్ట్రంలోని ఈ పోస్టులకు ఏపీ, టీఎస్‌పీఎస్సీలు వేర్వేరుగా పరీక్షలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనిపై టీఎస్‌పీఎస్సీతో చర్చించి తుది నిర్ణయానికి రావాలని ఏపీపీఎస్సీ భావిస్తోంది. కాగా ఉమ్మడి రాష్ట్రంలో 2008లో నిర్వహించిన గ్రూప్1 పోస్టుల భర్తీపై న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. అప్పటి నోటిఫికేషన్‌లోని ఈ పోస్టుల భర్తీలో అధికారులు రూల్ 7 నిబంధనకు విరుద్ధంగా 68 పోస్టులను భర్తీ చేయకుండా తదుపరి నోటిఫికేషన్‌కోసం పెండింగ్‌లో పెట్టారు. దీనిపై అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు.